# ప్రనిత్రా వనితా విరహం

పండు వెన్నెల...

డాబా మీద పడుకున్నాడు కుమార్. నిద్రపోలేదు. చల్లగాలికి చుట్టూ ఉన్న కొబ్బరిచెట్లు తలలూపుతున్నాయి. ఆకాశం నిర్మలంగా ఉంది. వాతావరణం హాయిగా ఉంది. అప్పుడు గుర్తుకొచ్చింది రమణి కుమార్‌కి!

రమణి మదిలో మెదిలేసరికి కుమార్ మనసంతా మధురానుభూతితో నిండిపోతుంది. కుమార్‌కి ఎవరో వ్రాసిన సినిమా పాట గుర్తుకొచ్చింది... 'విరహము కూడా సుఖమే కాదా...' అని. కానీ ఇప్పుడు అతడికి విరహం సుఖంగా అన్పించటం లేదు. మధురంగా ఉంది.

ఆ రోజు రాత్రి రమణితో కుమార్ గడిపిన క్షణాలు గుర్తుకొచ్చాయి... మనసంతా ఓ రకమైన హాయి నిండిపోయింది. శరీరంలో ఏదో 'జివ్వు'మని మొదలయ్యింది. కళ్ళు తన్మయత్వంతో మూసుకున్నాడు...

రమణి తెల్లచీర కట్టుకుని, మల్లెపూలు పెట్టుకుని, తనని కావలించుకుని ప్రక్కనే పడుకున్నట్లు ఫీలవసాగాడు... ఆమె అందమైన రూపం, పిటపిటలాడే యవ్వనం తనని కవ్విస్తున్నట్లు కలలు కనసాగాడు...

రమణి ఎర్రని పెదవి కుమార్ సున్నితంగా కొరికాడు. అధరాల మధువు జుర్రుకున్నాడు. ఏపిల్ పళ్ళులాంటి బుగ్గల్ని తనివి తీరా ముద్దాడాడు. తన బిగి కౌగిలిలో ఆమెను అదుముకున్నాడు. ఆమె ఉన్నతమైన వక్ష సంపదలో ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. కుమార్ శరీరంలో రక్తం వెచ్చగా ప్రవహించసాగింది. రమణి శరీరం మీద నూలు పోగులేదు. ఆమె పాలరాతి బొమ్మలా వుంది. వెన్నెల్లో మిల మిలా మెరిసిపోతోంది. కుమార్ కూడా నగ్నంగా తయారయ్యాడు. ఇద్దరూ డాబా మీద వెన్నెల దుప్పటిలో దాక్కున్నారు. కుమార్ కల ఇలా సాగుతున్న తరుణంలో, 'కూ' అని అతడు పనిచేస్తున్న ఫ్యాక్టరీ సైరన్ విన్పించింది.

కుమార్ కల తెగిపోయింది. రమణి అదృశ్యమై పోయింది. 'రేపు ఆదివారం. డ్యూటీకి ఆఫ్' ఊరు వెళ్లాలని నిశ్చయించుకున్నాడు.

నిద్రలోకి జారిపోయాడు.

●●●●●

ఆ మరుసటి రోజే విజయనగరం బయలుదేరాడు కుమార్.

బస్సు బయలుదేరింది.

రమణి గురించి ఆలోచనలు మొదలయ్యాయి... ఆలోచనలు ఆగిపోగానే బస్సు విజయనగరం చేరుకుంది. ఉరుకుల, పరుగులతో రిక్షా మీదకు గెంతాడు కుమార్.

రిక్షా దాసన్నపేటలో కుడివైపు సందులో రెండో ఇంటి ముందు ఆగింది. రిక్షా దిగి గేటు తీసుకుని లోపలకి పరుగుతీసాడు.

రమణి కోసం ఇల్లంతా వెదికాడు. కన్పించలేదు. 'ఎక్కడికి వెళ్లింది చెప్మా?' అనుకుని పెరట్లోకి వెళ్లాడు.

చక్కటి భంగిమలో ఒంగొని మొక్కలకి నీళ్లు పోస్తున్న రమణిని చూసి అమాంతం అలాగే ఒడిసి పట్టుకుని ఏదో చేద్దామన్న కోర్కెను ఆపుకుని, "హాయ్ రమా వచ్చేశా!" అన్నాడు. రమణి చివ్వున తలతిప్పి చూసింది. చూసి "ఎప్పుడు వచ్చేవు బావా?" సంతోషంగా, వేరువుగా వస్తూ అంది.

"ఇప్పుడే. నీ ఉత్తరం అందిన తరువాత ఇంకా రాకుండా ఉంటానా!"

"థాంక్యూ బావా"

సిగ్గు పడింది రమణి.

రమణి చేతిని తన చేతిలోకి తీసుకుని, మరో చేయి ఆమె భుజం వైపు వేసి ఆమెను ఇంట్లోకి తీసుకెళ్లాడు కుమార్.

"ఇదిగో. ఇవేమిటో చూడు" అంటూ రెండు ప్యాకెట్లు అందించాడు.

రమణి విప్పి చూసింది. ఒకటి చీర. రెండు గోల్డు కవరింగ్ చెయిన్‌తో రిస్టు వాచీ. ఆమె కళ్లు పత్తి పూలయ్యాయి.

"అబ్బా! చీర ఎంత బావుందో" విప్పి చూసింది.

"మరి, వాచీ బాగులేదా" గోముగా అన్నాడు కుమార్.

"నువ్వు నాకు ఏం తెచ్చినా బావుంటుంది బావా" అంది రమణి ఆనందంగా.

"అయ్యో! నా తెలివి మండ. అసలైనవి మర్చిపోయాను. ఇప్పుడే బజార్లోకి వెళ్లొస్తా నుండు" అంటూ పరుగుదీయబోయాడు కుమార్.

"ఆగు బావా. తరువాత తెమ్పుకోవచ్చులే" అని రమణి కుమార్ చేయి పట్టుకు ఆపింది.

జియోలక్ష్మి

"అమ్మో! అవి ఇప్పుడు వెరివెరీ అర్జెంట్. అసలు అవి లేకపోతే నా ట్రిప్పే వేస్టు" అని ముందుకు అడుగు వేయబోతూ ఆగి, "ఏవిటి వీళ్ల సంగతి? ఊరెళ్లారా?" అడిగాడు కుమార్ సంతోషాన్ని మనసులో దాచుకుంటూ.

"అవును. అందుకేగా ఉత్తరం రాశా" మునిపంటితో పెదవిని నొక్కుతూ కొంటెగా చూస్తూ అంది రమణి.

ఆ స్టైయిల్లో రమణిని చూసి కుమార్ ఆగలేక దగ్గరికి లాక్కుని ఆమె పెదవులని గట్టిగా ముద్దుపెట్టుకుని వదిలాడు.

"ఇప్పుడే వస్తా. ఇంతలో నువ్వు అన్ని పనులు ముగించుకుని రెడీగా ఉండు" అంటూ బయటకు వెళ్లిపోయాడు.

రమణి నవ్వుకుంది. ఆ నవ్వు వెనక అర్థం ఒక్క రమణికి మాత్రమే తెలుసు.

● ● ● ● ●

ఎంత తొందరగా బయటకు వెళ్లాడో, అదే స్పీడుతో ఆటోలో ఇంటికి వచ్చాడు కుమార్. ఆటోలోంచి ఓ బుట్ట దింపాడు. దాని నిండా మల్లెపూలున్నాయి. ఒక ప్లాస్టిక్ బ్యాగ్ తీసుకొచ్చాడు. దాని నిండా స్వీట్సు ఉన్నాయి. అతడి మనసు మాత్రం అతడి అధీనంలో లేదు. రమణి అధీనంలో ఉంది. 'కొత్త పిచ్చాడు పొద్దెరగడు' అన్నట్లుంది అతడి పరిస్థితి.

"ఎందుకు బావా ఇన్ని మల్లెపూలు" రమణి ఆశ్చర్యంగా అడిగింది.

"వర్షం... మల్లెపూల వర్షంలో తడిసిపోవాలి." అన్నాడు కుమార్.

"తరువాత తడుద్దురుగాని, ముందు స్నానం చేసి భోంచేద్దురు రండి బావా" అంది.

"భోజనం తరువాత!" ఆమె కళ్లలోకి సెక్సీగా చూస్తూ అడిగాడు.

"నిద్రపోదాం" అంది బుగ్గలు ఎరుపెక్కుతుండగా.

"అవును నిద్రపోదాం. ఆడవాళ్ల మాటలకి అర్థాలు వేరులే. నీక్కావలసిన నిద్ర నాకు తెలుసు. పద నీళ్లు పెట్టు" అన్నాడు కుమార్ బట్టలు విప్పుతూ

వేణ్ణీళ్లతో సరిగంగ స్నానాలు కానిచ్చారు కుమార్, రమణి. చాలా రోజుల్నుంచి దాహంతో ఉన్న మనిషికి అమాంతం ఒక నది కన్పడితే ఎలా అయిపోతాడో అలా ఉంది కుమార్ పరిస్థితి. ఏం చేస్తున్నాడో అతడికే తెలియదు.

బంగారు బొమ్మ, శృంగార కొమ్మలాంటి రమణిని చూసి ఎవరికైనా మతిపోక మానదు. కుమార్ దాదాపు పిచ్చివాడయి పోయాడు. స్నానం, పానం ముగించి ఇద్దరూ బెడ్‌రూమ్ లోకి చేరుకున్నారు.



బెడ్‌రూమ్ అంతా మల్లెపూలతో డెకరే
వేసాడు కుమార్. స్వీట్లు, పళ్లు
...ిమాలోలా బెడ్ ప్రక్కనే
...ట్టుకున్నాడు.

తెల్లని ఖద్దరు బట్టలు కట్టుకుని, సెంటు స్ప్రే వేసుకుని ఒక లవంగంమొగ్గ నోటిలో ...సుకుని నములుతూ మంచం మీద ...దుకుని రమణి కోసం చూస్తున్నాడు.

రమణి వచ్చింది. శృంగార దేవతలా కొత్త ...ర కట్టుకుని బిగుతైన జాకెట్ వేసుకుని అందమైన రొమ్ముల అందాన్ని మరింత ద్విగుణీకృతం చేసుకుంటూ, కళ్లనిండా కాటుక దిద్దుకుని మీన నయనాలను తిప్పుతూ, జడ వదులుగా పిరుదులపై నుండి జారుతుండగా, సన్నని తెల్లని నునుపైన నడుముతో, విశాలమైన కటి ప్రదేశం కన్పిస్తుండగా అపర మయూరిలా హంసగమన అయి వచ్చింది.

విప్పారిన నేత్రాలతో అలాగే ఆమెను చూస్తుండిపోయాడు కుమార్.

'ఇంత అందం రమణిలో ఉందని ఇంతకు ముందు గమనించి ఉండక పోవటం తన పొరపాటు. ఒక వేళ గమనిస్తే వాళ్లతో ఆ విధంగా అనేవాడు కాదు. అయితే ఇప్పుడేం అయిందిలే' అని తనలో కుమార్ అనుకున్నాడు. అనుకుని ఆమెని తనమీదకి లాక్కోబోయాడు. ఆమె దూరంగా జరిగింది. ఆమె చేతిలో పాలగ్లాసు ఉంది. ఆమె ఊపిరుల చెప్పదవానికి పాలు మరిగిపోతున్నాయా అన్నట్లు పాలు ఆవిర్లే వస్తున్నాయి. గ్లాసు అందుకున్నాడు కుమార్. టేబుల్ మీద పెట్టి, అలాగే ఆమె చేతిని అందుకుని మీదకు లాక్కున్నాడు. కుమార్ కింద. రమణి పైన. ప్రక్కకు తొలిగింది రమణి. ఆ తొలగటంలో ఆమె పైట తొలిగింది. బంగారు కలశాల్లాంటి ఆమె పాలిండ్ల మధ్య సన్నని లోయ కుమార్‌ని ఎక్కడో తాకింది. ఇక ఆగలేకపోయాడు.

"నీ అధరాల మధువు, హృదయపు బరువు ఉండగా ఇంకా పాలు ఎందుకు రమణీ—" తమకంతో అన్నాడు కుమార్.

ఆమెకు కూడా అలాగే ఉంది. కళ్లు మూసుకుంది. కుమార్ ఆమెను ఆక్రమించుకున్నాడు. చీర, జాకెట్టు విప్పదీశాడు. లంగా బొందు ఊడిరావడం లేదు. అతడి చేతుల్తో ఆమె కాళ్లమీద నుంచి పైకి పోతున్నాడు.

ఇంతలో ఎవరో తలుపు మీద చప్పుడు చేశారు.

"అమ్మాయ్!" అన్న పిలుపు వినపడింది. తృళ్లిపడి లేచి, గాబరాగా చీర, జాకెట్టు సర్దుకుంది రమణి.

"ఎవరు రమా? మావయ్య గొంతులాగ ఉందే" అన్నాడు కుమార్ భయంగా.

"అవును. బాబాయ్"

"అయ్యో చచ్చాం. ఇప్పుడెలాగు?"

"ఉండండి. వెళ్లి తలుపు తీసి వస్తాను" అంది. మళ్లీ తలుపు కొట్టిన చప్పుడు.

రమణి పరుగున వెళ్లి తలుపు తీసింది. ఎదురుగా బాబాయి, పిన్ని.

"ఏమమ్మా వచ్చాడా వాడు?" అనుమానంగా అడిగాడు రమణి బాబాయి.

"వచ్చారు" అని తల వూపింది రమణి.

"నమస్కారం మావయ్యా" అనుకుంటూ లోపల్నుంచి తల ఆదీ సర్దుకుంటూ వచ్చాడు కుమార్.

"భలేవాడివేనయ్యా!" అంటూ పగలబడి నవ్వాడు రమణి బాబాయి. పిన్ని ముసిముసిగా నవ్వింది.

రమణి ఫక్కున నవ్వింది.

కుమార్‌కి ఏడుపొచ్చినంత పనయ్యింది. సిగ్గు, అవమానంతో తల దించుకున్నాడు.

"ఇప్పుడు మిమ్మల్ని మేం డిస్టర్బ్ చెయ్యాలని రాలేదోయ్. అయితే ఒక్క మాట. పెద్దల మాట చద్దన్నపు మూట అన్నారు. ఈ మాట గుర్తుంచుకో" అన్నాడు బాబాయి సోఫాలో కూర్చుంటూ.

"మరయితే రమణి నాకు ఎవ్వరూ ఇంట్లో లేరు. నేను ఒక్కతినే ఉన్నాను అని ఎందుకు ఉత్తరం వ్రాసింది" విసుకోపంతో అన్నాడు కుమార్.

"ఎందుకు వ్రాశావో చెప్పమ్మా" అన్నాడు బాబాయి రమణి వైపు తిరిగి.

"బాబాయి వ్రాయమన్నారు, వ్రాశాను" అంది రమణి.

"అవునోయ్ నేనే వ్రాయమన్నాను. మరి నీ మనోనిగ్రహం ఎలా వుందో తెలుసుకుందామని."

"నా మనోనిగ్రహానికేం బాగానే వుంది" తల వంచుకుని అన్నాడు కుమార్.

"కోతలు కొయ్యకోయ్. లెటర్ చూసి ఆదరాబాదరగా ఆకలేసిన పులిలా పరుగున వచ్చావు" అన్నాడు బాబాయి నవ్వుతూ.

"ఎంతకి మేనల్లుడయితే మాత్రం, అంత ఆట పట్టించకూడదండి. తరువాత మనకే ముప్పు" అంది రమణి పిన్ని, బాబాయిని మందలిస్తూ.

"నువ్వూర్కోవే. లేకపోతే నాతో పందెం కాస్తాడా? 'ఆషాడ మాసం, ఆవకాయి ఏం లేదు. మాకు అలాంటి పట్టింపులు లేవు. పెళ్ళయిన వెంటనే ఆషాడం వస్తే పెళ్లాన్ని వదిలేయ పనిలేదు. అమ్మాయిని నీతోబాటు తీసుకెళ్లవయ్యా' అంటే— నాకే నీతులు చెప్పాడు. దేనికయినా మనో నిగ్రహం ఉండాలన్నాడు. తను ఈ నెల రోజులూ అమ్మాయిని కలవనన్నాడు. దానికి ప్రతిగా నన్ను సిగరెట్లు కాల్చడం మానెయ్యమన్నాడు. నా మనో నిగ్రహం ప్రకారం సంవత్సరాల తరబడి ఉన్న అలవాటు మానుకున్నాను. కానీ వాడి ఛాలెంజ్ వాడు నిలబెట్టుకో లేకపోయాడు..." అన్నాడు బాబాయి మీసం మెలి వేస్తూ.

"సర్లే. ఊర్కోండి. వాడి వయసులో మీ వేషాలు నాకు తెలియనివా?" అంది పిన్ని. "నాయనా మీరు తలుపులు గట్టిగా వేసుకోండి. అలా మేం సినిమాకి వెళ్ళి, బంధువులు ఇంటికి వెళ్ళి, రేపు మళ్ళీ ఈ టైముకి కనపడతాం. ఏమండీ" అంది పిన్ని, బాబాయిని మోచేత్తో పొడుస్తూ.

"అలాగే పదవే" అంటూ, బాబాయి పిన్నిని అనుసరించాడు.

తలుపులు మూసి కుమార్ రమణిని ఎత్తుకుని బెడ్ రూమ్‌లోకి పరుగుతీసాడు.

●

**టీ.వి. కొనాం**

"ఏమిటే?! మీ ఇంటికి పుష్కరాలకు ఏ చుట్టాలూ రాలేదా? ఏం? ఆ టైంలో మీరు ఎక్కడికైనా రాజమండ్రి వదిలి వెళ్ళారా ఏమిటి?"

"అబ్బే! ఎప్పటినుంచో టీవి. కొనాలను కుంటున్నాం కదా! పుష్కరాల ముందు టీవి. కొన్నామంతే"

— కోగంటి మురళీకృష్ణ.